బాబుకు సద్బుద్ధి ప్రసాదించు స్వామీ..

- కూటమి నాయకుల పాపాలను ప్రక్షాళన చేయి ..
- శ్రీవారిని వేడుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మధురవాడ శ్రీనివాసనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కుంతీ మాధవస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పద్మనాభం: రాజకీయ లబ్ధి కోసం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని వేదికగా చేసుకుని సీఎం చంద్రబాబునాయుడు నీచ రాజకీయాలు చేయడం తగదని ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు అన్నారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారని సీఎం చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచార పాపాల ప్రక్షాళనకు పద్మనాభం లోని కుంతీ మాధవ స్వామి ఆలయంలోని కుంతీ మాధవ స్వామి, అనంత పద్మనాభ స్వామి సన్నిధిలో శనివారం వైఎస్సార్ సీపీ శ్రేణులు పూజలు చేశారు. బాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు అముజూరి అప్పారావు, చందక శ్రీను, ఈర్ల ఈశ్వరరావు, తాలాడ పద్మనాభం, బోని సన్యాసినాయుడు, సుంకర నారాయణరావు, సీర సూరప్పడు, పల్లి గోవింద, బేపల గురునాయుడు, సుంకర పైడినాయుడు, అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి నాయకులది పూటకో మాట

తగరపువలస: తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు, కూటమి నాయకులు పూటకో మాటతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని భీమిలి అర్బన్, రూరల్ వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. వారి పాపాలను ప్రక్షాళన చేయాలని కోరుతూ స్థానిక వెంకటేశ్వరమెట్టపై శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని శనివారం వేడుకున్నారు. ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు కొట్టి, బేడీ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఒకటి,మూడు వార్డుల అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, అల్లిపల్లి నరసింగరావు, రెండోవార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, జీవీ రమణ, చిల్ల బాబయ్యరెడ్డి, వాసుపల్లి కొండబాబు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, పీతల వెంకట అప్పారావు, వెంపాడ వెంకటరమణ, ముద్దాడ సూరప్పడు, అక్కరమాని చినబాబు, తమ్మిన కూర్మారావు, మల్లేటి హరిశంకర్, కుంచా శివ రామకృష్ణ, చింతగుంట శివ, దుంప సాయి రెడ్డి, గిడిజాల రమణ, మునకాల ఆదినారాయణ, చిల్ల ప్రమీల, చేట్ల అప్పలసూరమ్మ, గేదెల సత్యనారాయణ, జగన్నాధ ఎల్లాజీ, తమ్మిన నరసింగరావు, చిల్ల గణేష్‌రెడ్డి, ఎస్.నాగిరెడ్డి, సిమ్మల ప్రసన్న, జీరు శ్రీనివాసరెడ్డి, కంఠిమహంతి మహేష్, కోండ్రు రమణ, చేట్ల నరసింగ్, శీరపు నరసింహారావు, పల్ల పెంటరాజు, కె.ఎ.ఎస్.ఎన్.రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బంక శ్రీను, నాగ పాల్గొన్నారు.

టీటీడీ ఖ్యాతి మంట గలుపుతారా?

కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనా వైఫల్యాలను, విశాఖ స్టీల్‌ప్లాంట్ విక్రయాన్ని దాచేందుకు గాను పవిత్రమైన టీటీడీ పేరు ప్రఖ్యాతులను టీడీపీ మంట కలుపుతోందని ఆనందపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. టీడీపీ నాయకులకు గోవిందుడు మంచి బుద్ధి ప్రసాదించాలని అర్చనలు, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండలఅధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బోని అప్పలనాయుడు, పిన్నింటి వెంకటరమణ, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, గండ్రెడ్డి శ్రీనివాస్, కోరాడ వెంకటరమణారావు, చందక సూరిబాబు, ఉప్పాడ సూర్రెడ్డి, లెంక రాంబాబు, షిణగం దామోదరరావు, ఎస్.చంద్రమౌళి, కోరాడ అప్పలస్వామి నాయుడు, ఇల్లాపు వెంకటరావు, బొట్ట రామకృష్ణ, పాండ్రంకి అప్పారావు, షిణగం అప్పలరాజు, బలిరెడ్డి మహేష్, కోరాడ మునలినాయుడు, ఉప్పాడ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్‌లో..

మధురవాడ: నగరపాలెం రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మధురవాడ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నగరాలు సామాజిక వర్గం అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతిన హనుమంతురావు, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వంకాయల మారుతీప్రసాద్, పిళ్లా సూరిబాబు, జగ్గపిల్లి నరేష్, పోతిన సురేష్, పెంద్ర అప్పన్న, చేకూరి రజని, ముచ్చు రామారావు, పిళ్లా వెంకటరమణ, బెల్లాపు పాపారావు, పోతిన శేషుబాబు, నాగోతి తాతారావు, రాజాం నాయుడు, కల్లేపల్లి శంకరరావు, శివారెడ్డి, నాగేశ్వరరావు, పిళ్లా అప్పన్న, పోతిన అచ్చియ్యపాత్రుడు పాల్గొన్నారు.

ఇది కూటమి నాటకం

కొమ్మాది: చంద్రబాబు పాపాలు ప్రక్షాళన చేయాలని కోరుతూ 4వ వార్డు మంగమారిపేట రామాద్రిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌలపల్లి లక్ష్మి, స్థానిక నాయకులు మేరుగు చిన్నారావు, సాడి రమణ, వాండ్రాసి సన్యాసిరావు, కొండబాబు, స్వామి, చిన్నారావు, అప్పలరాజు, శివ పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొండబాబు తదితరులు



గంభీరంలో శరణ్య వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్న ఆనందపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు



తగరపువలస వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

కేజీబీవీ విద్యార్థినులకు ప్రశంసలు



గెలుచుకున్న జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

భీమునిపట్నం: భీమిలి కస్తూర్బా గాంధీ విద్యాలయానికి చెందిన విద్యార్థినులు ఇటీవల విశాఖలో జరిగిన పర్యాటక దినోత్సవ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పదో తరగతి విద్యార్థిని ప్రవల్లిక డ్రాయింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలవగా, తొమ్మిదో తరగతి విద్యార్థిని ధరణి వ్యాసరచన పోటీల్లో మూడో స్థానాన్ని గెలుచుకుంది. ఉమాలహరికి కన్సొలేషన్ బహుమతి లభించింది. వీరిని విద్యాలయం వద్ద ప్రిన్సిపాల్ గంగాకుమారి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కుమార్, సిబ్బంది శనివారం అభినందించారు.

10వ తేదీ నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న భక్తులు

భీమునిపట్నం: భీమిలి సమీపంలోని కీతినిపేట వద్దనున్న ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో అక్టోబర్ 10 నుంచి 17వ తేదీ వరకు శ్రీవారి తృతీయ తిరు పవిత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి శనివారం తెలిపారు. పవిత్రోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.సూర్యనారాయణ మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, అర్చకులు పురాణం శేషాచార్యులు పాల్గొన్నారు.


పెంటథ్లాన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



వీరభద్రను అభినందిస్తున్న హెచ్‌ఎం బాలామణి తదితరులు

పద్మనాభం: రాష్ట్రస్థాయి పెంటథ్లాన్ పోటీలకు పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగగతి విద్యార్థి పి.వీరభద్ర ఎంపికయ్యాడు. ఆనందపురం కేకేఆర్ గౌతం స్కూల్లో ఈ నెల 27న ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 విభాగం పెంటథ్లాన్ పోటీల్లో వీరభద్ర ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వీరభద్రను పాఠశాల హెచ్‌ఎం ఎ.బాలామణి, పీడీ నారాయణమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎ.నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఎ.అప్పారావు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5,180 విత్తనబంతుల తయారీ



సీడ్ బాల్స్ తయారీలో శిర్లపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

తగరపువలస: ఆనందపురం మండలం శిర్లపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు శనివారం 5,180 విత్తనబంతులు తయారు చేశారు. జై వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ విత్తనాలు ఉపయోగించి వీటిని తయారు చేశారు. గంధవరం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అక్టోబర్ 2 నాటికి కోటి సీడ్ బాల్స్ సిద్ధం చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. వీటిని రోడ్ల పక్కన, పాఠశాలల వద్ద వేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి నాళం లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయిని శారద, సర్పంచ్ తాటికొండ వెంకటరావు, రవిచంద్ర పాల్గొన్నారు.

యువకుడిని కాపాడిన లైఫ్‌గార్డ్స్



కాపాడిన యువకుడితో లైఫ్‌గార్డ్స్

కొమ్మాది: రుషికొండ బీచ్‌లో ఓ యువకుడు కొట్టుకుని పోతుండగా లైఫ్‌గార్డ్స్ అతని ప్రాణాలు కాపాడారు. వివరాలివి.. జార్ఖండ్‌కు చెందిన ముగ్గురు యువకులు శనివారం సాయంత్రం బీచ్‌లో స్నానం చేసేందుకు సముద్రంలోకి దిగారు. అలల ఉధృతి ఎక్కువగా ఉండటంతో వీరిలో ఒకరైన దేవ్ కొట్టుకునిపోతుండగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న లైఫ్‌గార్డ్స్ సూరాడ నూకరాజు, సతీష్ గమనించి సురక్షితంగా తీరానికి తీసుకువచ్చారు. వారికి మెరైన్ పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

పుష్కరఘాట్‌లో రూ.12.85 లక్షలతో అదనపు వసతులు



అదనపు వసతుల ప్రారంభోత్సవంలో గ్రామపెద్దలు, దివీస్ సిబ్బంది

తగరపువలస: భీమిలి మండలం టి.నగరపాలెం గోస్తని తీరంలోని పుష్కరఘాట్‌కు దివీస్ లేబొరేటరీ యాజమాన్యం రూ.12,85,626లో మరమ్మతులు, అదనపు వసతులు కల్పించి, శనివారం ప్రారంభించింది. సంస్థ సీఎస్‌ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మెట్లు, ప్రహరీ ఎత్తు పెంపు, రెయిలింగ్, లైట్లు, బెంచ్‌లు, బట్టలు మార్చుకోవడానికి గదుల నిర్మాణంతో పాటు మరమ్మతులు చేయించినట్టు తెలిపారు. గ్రామపెద్దలు పొట్నూరు చంద్రశేఖర్, ఇద్దిపల్లి కనక సింహాచలం రాము, దివీస్ ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, పి.శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

త్రో బాల్ జాతీయ పోటీలకు జ్యోతివర్మ



జ్యోతి వర్మను అభినందిస్తున్న నరసింగరావు

తగరపువలస: చిట్టివలస శ్రీకృష్ణా జూనియర్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థి సీహెచ్ జ్యోతి వర్మ అక్టోబర్ 3 నుంచి 5 వరకు హైదరాబాద్‌లో జరగనున్న జాతీయ త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల నగరంలోని ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన ఇంద్రాణి జగ్గారావు 34వ రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీల్లో రెండో స్థానం సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు జ్యోతివర్మను కళాశాల చైర్మన్ బి.నరసింగరావు శనివారం అభినందించారు.

ఇంటి నిర్మాణానికి కేంద్రం సాయం రూ.1.80 లక్షలు

తగరపువలస: రాష్ట్రంలో పేదల ఇంటి నిర్మాణానికి ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ సాయంగారూ.1.80 లక్షల వంతున అందిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు తెలిపారు. ఆనందపురం మండలం పెద్దిపాలెంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన సాయం అందించి, తక్షణమే ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముదిలి చిన్నయపాత్రుడు, పంచాయతీ కార్యదర్శి ఎన్.సంతోష్‌కుమార్, సచివాలయ సిబ్బంది మోహన్, మౌనిక, అనిత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా విద్యుత్ దీపాలు



కాలనీలో వెలగని విద్యుత్ దీపాలు

పీఎం పాలెం: జీవీఎంసీ ఆరోవార్డులోని పీఎం పాలెం షుగర్ కేన్ ఫ్యాక్టరీ కాలనీలో ఏర్పాటు చేసిన వీధిదీపాలు వెలగక పోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రధాని రహదారి నుంచి ఈ కాలనీకి వెళ్లడానికి సుమారు 2 కిలోమీటర్ల పొడవునా ఉన్న రోడ్డుపై ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. అయితే, ఆ లైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో చీకటిలో బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీధిదీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు రాట



బాలాజీనగర్‌లో ఉత్సవ రాట వేస్తున్న స్థానికులు

తగరపువలస: శరన్నవరాత్రి ఉత్సవాలకు ఒకటో వార్డు బాలాజీనగర్‌లో యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో రాట వేశారు. గ్రామపెద్దలు జగుపల్లి ప్రసాద్, తమ్మిన అయ్యన్నపాత్రుడు, జగుపల్లి చిట్టిబాబు, ఉపేంద్ర, నాని, శ్రీను పాల్గొన్నారు.

4వ వార్డులో..

కొమ్మాది: 4వ వార్డు మంగమారిపేట వీబీసీ కాలనీ వద్ద దేవి నవరాత్రుల మహోత్సవాలకు అంకురార్పణ చేస్తూ శనివారం రాట వేశారు. తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

లొడగలవానిపాలెంలో..

తగరపువలస: ఆనందపురం మండలం లొడగలవానిపాలెంలో దసరా ఉత్సవాలకు పంచాయతీవాసులు శనివారం ఉత్సవరాట వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లొడగల రాజేశ్వరి, రమణ, నాగరాజు, వెంకటరావు, కంచిబోయిన శ్రీను, నమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'పద్మశాలీలను అవమానపరుస్తున్న కూటమి ప్రభుత్వం'

మధురవాడ: కూటమి ప్రభుత్వం పద్మశాలి కులం కాని వారికి ఆ కార్పొరేషన్‌లో డైరెక్టర్ పదవి ఇచ్చి తమ కులాన్ని అవమాన పరుస్తోందని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వానపల్లి ఈశ్వరరావు, సంఘ ప్రధాన కార్యదర్శి వానపల్లి సత్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ప్రతి జిల్లాకు ఒక డైరెక్టర్ పోస్టు ఇచ్చిందని తెలిపారు. విశాఖ జిల్లాలో మాత్రం పద్మశాలి కులం కాకుండా దేవాంగ కులానికి చెందిన వ్యక్తికి డైరెక్టర్ పదవి ఇచ్చారని, అది సరికాదని పేర్కొన్నారు. తప్పుడు కుల ధ్రువ పత్రాలతో తమ కులానికి రావలసిన పదవులు పక్కదోవ పట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుడు సత్య మాట్లాడుతూ ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి, జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి కూడా తీసువెళ్లామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటన రాకపోతే త్వరలోనే కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

గ్రామసభల్లో డీ పట్టా భూముల రికార్డుల పరిశీలన

తగరపువలస: ఆనందపురం మండలంలో శనివారం పలు పంచాయతీలలో జరిగిన గ్రామసభలలో వీఎంఆర్డీఏ, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొని డీ పట్టా భూములకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. వీరిలో వీఎంఆర్డీఏ నుంచి లక్ష్మణరెడ్డి, కీర్తి, ఆనందపురం తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ తదితరుల బృందం వెల్లంకి, గుడిలోవ, కణమాం, రామవరం, ముకుందపురం పంచాయతీలలో పర్యటించారు.

రేపటిలోగా ఆస్తి పన్ను చెల్లిస్తే వడ్డీ రాయితీ

మధురవాడ: జీవీఎంసీ పరిధిలో ఆస్తిపన్ను మొదటి వాయిదా చెల్లించటానికి ఈ నెల 30వ తేదీతో కాల పరిమితి ముగిసిపోతుందని జోన్-2 కమిషనర్ పి.సింహాచలం తెలిపారు. ఆ తర్వాత పన్ను చెల్లిస్తే వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ లోగా చెల్లించి వడ్డీ మినహాయింపు పొందాలని కోరారు. ఈ ఏడాది పన్నుతో పాటు బకాయిలు కూడా సకాలంలో చెల్లించి జీవీఎంసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

వరద బాధితులకు కిట్ల పంపిణీ

తగరపువలస: భీమిలి కేథరిన్ విద్యాసంస్థల అధినేత ఆలీవర్ ఆర్ రాయి విజయవాడ వరద బాధితులకు రెండో విడత సాయంగా శుక్ర, శనివారాల్లో 400 కుటుంబాలకు రూ.8 లక్షల విలువైన సాయం అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.2వేల విలువైన కిట్‌ను అందించినట్టు తెలియజేశారు. ఈ కిట్‌లో రెండేసి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బెడ్‌షీట్, టవల్, పిల్లో, దోమలతెర, పుస్తకాలు, బట్టలు ఉన్నట్టు తెలిపారు. వరద బాధితులకు సాయం చేసేందుకు అండగా నిలిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం

తగరపువలస: ఆనందపురం మండలం శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ఐటీలో ఆరురోజుల పాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.శంభుప్రసాద్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రతి రంగంలో ఆవశ్యకతను చాటుకుంటోందన్నారు. దీనిని ఎంతవరకు సద్వినియోగం చేసుకోగలమో సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎన్.ప్రసాదరాజు, కో-ఆర్డినేటర్లు ఎస్.శిరీష, రాంకుమార్, 50 మందికి పైగా అధ్యాపకులు, ప్రొఫెసర్లు హాజరయ్యారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

పద్మనాభం: త్వరితగతిన కాలనీ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి సునీత సూచించారు. 'మన ఇళ్లు-మన గౌరవం'పై మండలంలోని 22 సచివాలయాల్లో శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. రెడ్డిపల్లిలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ మండలంలోని 1001 కాలనీ ఇళ్లను అసంపూర్తిగా నిర్మించి, వదిలేశారన్నారు. లబ్ధిదారులు వీటిని మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏఈ పద్మజ, వైఎస్సార్ సీపీ నాయకుడు ఈర్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు

తగరపువలస: ఆంధ్రప్రదేశ్-2047 హాలో కార్యక్రమంలో భాగంగా శనివారం రాయిప్పాలెం జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చర్చా కార్యక్రమాలలో పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో వరుసగా విజయదుర్గ, అలివేలు, గీతాంజలి, తామేష్ విజేతలుగా నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వారపు సంత వివాదం మళ్లీ మొదటికి..

- కొమ్మాది రోడ్డులోకి తరలింపునకు ససేమిరా అన్న వ్యాపారులు
- జెడ్పీ కార్యాలయం వద్ద బైఠాయింపు



మధురవాడ జోనల్ కార్యాలయంలో వ్యాపారులతో చర్చిస్తున్న అధికారులు, నాయకులు



మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద బైఠాయించిన వ్యాపారులు

మధురవాడ: జీవీఎంసీ జోన్-2 కేంద్రం మధురవాడ జోనల్ ఆఫీసు పరిసర ప్రాంతాల్లో ఉన్న హైవే సర్వీసు రోడ్డులో ప్రతి శనివారం నిర్వహిస్తున్న వారపు సంత వివాదం మరోసారి రాజుకుంది. తరచూ ట్రాఫిక్ జామ్, శనివారం సాయంత్రమైతే ఆ మార్గంలోకి ఏ వాహనాలు వెళ్లలేని పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. అధికారులు వారపు సంతను కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డులో మూడు గుడుల వెనుక పరిసర ప్రాంతాల్లోకి తరలించాలని నిర్ణయించగా, దానిని వ్యాపారులు, సీఐటీయూ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. శనివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పలు దఫాలుగా జీవీఎంసీ, పోలీసు అధికారులు, టీడీపీ నాయకులు వ్యాపారులు, సీఐటీయూ నాయకులతో చర్చలు జరిపారు. కొమ్మాది రోడ్డులోకి కాకపోతే, ఆఫీసు సమీపంలోనే ఉన్న దేవదాయశాఖ భూమి లేదా కరెంటు ఆఫీసు సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి అయినా వెళ్లాలని జెడ్సీ సింహాచలం, ట్రాఫిక్ సీఐ ఎస్. కాంతారావు, ఎస్ఐలు అనుముకొండ సురేష్, విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు కోరారు. దీనికి వ్యాపారులు అంగీకరించలేదు. ఇదే స్థలంలో ఆదివారం అయినా నిర్వహించుకోవడానికి అవకాశం ఇవ్వాలని, లేదంటే తాము రోడ్డున పడతామని భీష్మించుకు కూర్చున్నారు. చర్చలు విఫలం కావడంతో వ్యాపారులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆఫీసు బయట బైఠాయించారు. సీఐటీయూ నాయకులు డి.అప్పలరాజు, పి.రాజ్‌కుమార్, వ్యాపారుల సంఘం నాయకులు టి.అప్పారావు, వెంకటరమణ, శంకరరావు, లక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. అధికారులు శాంతింపచేయడంతో సాయంత్రం సంతను యథావిధిగా నిర్వహించారు. పోలీసులు ముందస్తుగా ఉదయం నుంచే దుకాణాలు పెట్టకుండా నియంత్రించారు. జీవీఎంసీ అధికారులు మాత్రం బ్యానర్లు ఏర్పాటు చేసి మమ అనిపించారు.

చెకుముకి పోటీల్లో రాణించిన విద్యార్థులు



విద్యార్థులకు పెన్నులు అందిస్తున్న ఉపాధ్యాయులు

భీమునిపట్నం: మండల స్థాయి చెకుముకి పోటీల్లో స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో పదో తరగతికి చెందిన సృజన, తొమ్మిదో తరగతికి చెందిన నిహాల్, ఎనిమిదో తరగతి విద్యార్థిని రేవతి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారిని పాఠశాల హెచ్‌ఎం ఇమంది వెంకటరావు, ఉపాధ్యాయులు అల్లాడి శ్రీనివాసరావు, సయిం అన్సారీ, మరగడ రామకృష్ణ అభినందించడంతో పాటు పెన్నులను బహూకరించారు.

విజన్ డాక్యుమెంటేషన్ ముసాయిదాపై వర్క్‌షాప్

పద్మనాభం: స్వర్ణాంధ్ర 2047 విద్యా శాఖకు సంబంధించి విజన్ డాక్యుమెంటేషన్ ముసాయిదా రూపకల్పనపై మండల విద్యా వనరుల కేంద్రంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఎంఈవోలు పొన్నగంటి రమణ, ఎస్‌డీ బాబూలాల్ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో మండలంలో ఏర్పాటు చేయనున్న విద్యా వసతులు, ఉపాధి కల్పన, నూరుశాతం అక్షరాస్యత, నైపుణ్యాభివృద్ధి, బాలికా అక్షరాస్యత పెంపుదల తదితర అంశాలపై వర్క్ షాపులో చర్చించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎంలు ఎం.వి.కృష్ణ కుమార్, విజినిగిరి శంకరరావు, ఎం.సన్యాసిరావు, ఎ.బాలామణి ఆర్.వి.వి.గిరి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.